ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -181 పేజీలు - 084 వెల - 04/- గురువారం 24 ఏప్రిల్ 2025


# పాక్‌కు పంచ్..!

## పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత ప్రభుత్వం





**ఉగ్రదాడి వెనుక బయటి శక్తుల ప్రమేయంపై ఆధారాలు లభ్యం**

**భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయం**

**భారత్ లోని పాక్ టూరిస్టులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని ఆదేశం**

**వాఘా-అటారీ చెక్ పోస్ట్ నిలిపివేత**

న్యూఢిల్లీ/ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి ఘటనలో "బాహ్య శక్తుల హస్తం" ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడి కావడంతో, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. దేశ భద్రతకు సంబంధించిన అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ మేరకు కీలక చర్యలకు ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా దశాబ్దాల నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయడం, అటారీ-వాఘా సరిహద్దును తక్షణమే మూసివేయడం వంటి ప్రధాన నిర్ణయాలున్నాయి. భారత్ తీసుకున్న అత్యంత కీలకమైన చర్యల్లో 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిరవధికంగా నిలిపివేయడం ఒకటి. ఈ ఒప్పందం ప్రకారం సింధు, దాని ఉపనదులైన జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదుల జలాలను ఇరు దేశాలు పంచుకుంటున్నాయి. పాకిస్థాన్‌లోని కోట్ల మంది ప్రజలకు ఈ నదులే ప్రధాన నీటి వనరు. మిగతాది 2లో...

# ఉగ్రచర్యలను ధీటుగా ఎదుర్కోవాలి

**ఉగ్రదాడిలో తెలుగు వ్యక్తుల మృతి :సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు**



**ఫహల్గామ్ ఉగ్రదాడిలో ఇద్దరు తెలుగు వ్యక్తుల మృతి**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు**

**ఉగ్రవాదం ద్వారా ఇప్పటివరకు ఎలాంటి లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టీకరణ**

అమరావతిఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడిలో చెందిన ఇద్దరు తెలుగు వ్యక్తులు మృతి చెందడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జె.ఎస్. చంద్రమౌళి, మధుసూదన్ కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ విషాద ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి, ఉగ్రవాదుల దాడిలో తెలుగు సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. మిగతాది 2లో...

## కృష్ణా జలాల పునఃపంపిణీపై.. కేంద్ర గెజిట్‌ను రద్దు చేయండి

**ట్రైబ్యునల్‌కు అదనంగా ఇచ్చిన టీవోఆర్ చెల్లదు**

**సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ వాదనలు**

**విభజన చట్టం ప్రకారం ఇప్పటికే కేటాయింపులు**

**వాటిని మళ్లీ పరిశీలించాలనడం తగదు**

**అంతర్రాష్ట్ర చట్టం సెక్షన్-3తో మాకు అన్యాయం: ఏపీ**



2లో

# నేరస్తులను వదిలిపెట్టం..!

## వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

**అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు**

**హంతకులను వదిలేది లేదని హెచ్చరిక**

**కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది**

**ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి**

**చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

ఒంగోలు,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి::దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మిగతాది 2లో...

## ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ




**జగన్ పిలుపుతో కొవ్వొత్తుల ప్రదర్శన**

**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీసిఎం జగన్**

## పీఎస్ఆర్ కు రిమాండ్

**నటి జత్వానీ కేసులో వచ్చే నెల 7 వరకు రిమాండ్**

**బుధవారం పీఎస్ఆర్ ను కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు**

**కోర్టులో స్వయంగా వాదనలు వినిపించుకున్న పీఎస్ఆర్**



అమరావతి,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీపై వేధింపులకు సంబంధించి నమోదైన కేసులో ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకు కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల 7 వరకు పీఎస్ఆర్ ను రిమాండ్ కు పంపుతూ బుధవారం కోర్టు తీర్పు వెలువరించింది. పీఎస్ఆర్ ను అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు బుధవారం ఉదయం థర్డ్ ఏసీజేఎమ్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి ఛాంబర్‌లో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట లాయర్‌తో కలిసి పీఎస్ఆర్ స్వయంగా వాదనలు వినిపించారు. జత్వానీ కేసులో ఏం జరిగిందనే అంశాలను జడ్జికి వివరించారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తన పాత్ర లేకపోయినా తన మీద కేసు పెట్టారని వాదించారు. తనపై తప్పుడు కేసు నమోదు చేశారని, తనకూ ఈ కేసుకు సంబంధం లేదని పీఎస్ఆర్ తెలిపారు

## ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

హైదరాబాద్,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. మిగతాది 2లో...



## ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

**ఫలితాలు విడుదల చేసిన మంత్రి లోకేశ్**

**81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు**

**93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా**

అమరావతి,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులుమిగతాది 2లో...



# నేరస్తులను వదిలిపెట్టం



(మొదటి పేజీ తరువాయి)

సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణహత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి హత్య జీర్ణించుకోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది.. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం.. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం.. కరుడు కట్టిన నేరస్తులతో హత్య చేయించారు.. 53 చోట్ల కత్తిపోట్లు-ఉన్నాయి. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అని పిస్తుంది.. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అన్నారు. యువగళం సమయంలో 100 రోజులు నారా లోకేష్ తో తిరిగారు.. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో రైతులకు అండగా నిలబడ్డాడు.. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజక వర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారు.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నా.. సీసీటీవీ కెమెరాల నుంచి క్లూస్ కూడా తీసుకుంటున్నాం.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వండి.. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతాం, కఠిన శిక్ష విధిస్తాం.. మా కుటుంబ సభ్యుల లాగా వీరయ్య కుటుంబాన్ని చేసుకుంటాం.. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తాం.. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదు.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని.. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు.. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని సిఎం వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ముఖ్యనేత, ఎన్‌జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014-19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.

# ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం

**: పోలవరం పనులపై మంత్రి నిమ్మల**

ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:
పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా ఆక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు. "ముఖ్యమంత్రిగా ప్రమాణ




స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు.

ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా ఆక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు.

పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.



# బాధిత కుటుంబాలకు ఓదార్పు అండగా ఉంటామన్న అమిత్ షా

శ్రీనగర్ ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు-సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా



ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# కృష్ణా జలాల పునఃపంపిణీపై.. కేంద్ర గెజిట్‌ను రద్దు చేయండి

న్యూఢిల్లీ/ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:
తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకానికి బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు కేంద్రం జారీ చేసిన నూతన అదనపు మార్గదర్శకాలు (టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్-టీవోఆర్) సరికాదని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ చేపడితే తనకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తంచేసింది. సదరు టీవోఆర్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరింది. నదీ పరివాహక ప్రాంతం, ప్రస్తుత నీటివాడకం లెక్కల ఆధారంగానే గతంలో నీటి కేటాయింపులు చేశారని, ఇప్పుడు పునఃపంపకాల కోసం ట్రైబ్యునల్‌కు విధివిధానాలు ఖరారు చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని తెలిపింది. ఈ మేరకు ఏపీ దాఖలుచేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఆంధ్ర తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపించారు. కేంద్ర నిర్ణయం ఆమోదయోగ్యం కాదని, నదీ జలవివాద చట్టం ప్రకారం బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు ఇలా అదనపు అంశాలు పరిశీలించే అధికారం లేదని తెలిపారు. విభజన చట్టం ప్రకారం నీటి కేటాయింపులకు రక్షణ ఉందని, ఇప్పటికే సెక్షన్ 89ఏ, బీ కింద ట్రైబ్యునల్ తెలుగు రాష్ట్రాల మధ్య నీటిని ప్రాజెక్టుల వారీ కేటాయింపులపై పరిశీలిస్తుండగా.. కొత్త నియమ నిబంధనలు చేర్చడం తగదన్నారు. %ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య కృష్ణా జలాల పంపిణీలో భాగంగా ఉమ్మడి రాష్ట్రానికి గతంలో 811 టీఎంసీలు కేటాయించారని గుర్తుచేశారు. విభజన తర్వాత ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని.. వెల్లడించారు. ఇప్పుడు వీటిని మళ్లీ మొదటి నుంచి పరిశీలించేలా విధివిధానాల ఖరారు తగదని, దీనివల్ల ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందని.. దీనిని సవరించే అధికారం, హక్కు కేంద్రానికి లేవన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీలకు బచావత్ ట్రైబ్యునల్ 2013లోనే ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరుపుతూ తీర్పు ఇచ్చినా.. న్యాయపరమైన వివాదాల కారణంగా అమల్లోకి రాలేదని.. ఈ తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ నీటి పంపకాలపై రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89కు భిన్నంగా కేంద్రం ఏకపక్షంగా కొత్త టీవోఆర్ విడుదల చేసిందని తెలిపారు. కోర్టు సమయం ముగియడంతో తదుపరి వాదనలు గురువారం వింటామని.. సమయం సరిపోదనుకుంటే ఇంకో రోజు కూడా వింటామని ధర్మాసనం స్పష్టం చేసింది. గురువారం సమగ్ర సమాచారం ఇస్తామని గుప్తా తెలిపారు.

### పూర్వాపరాలివీ..:

రాష్ట్ర విభజన జరిగాక కృష్ణా జలాల పంపకాలపై కొత్త ట్రైబ్యునల్ వేయాలని తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2023లో 2 రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్ ఢిల్లీలో అప్పటి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసినప్పుడు కూడా.. కొత్త ట్రైబ్యునల్ వేయాలని తెలంగాణ కోరింది. అయితే సుప్రీంకోర్టులో కేసును ఉపసంహరించుకోవాలని షెకావత్ సూచించడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం కేసు వాపస్ తీసుకుంది. దరిమిలా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 అక్టోబరు 6న కేంద్రం కొత్త టీవోఆర్‌తో గెజిట్ విడుదల చేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956లోని సెక్షన్ 3 ప్రకారం పునఃపంపిణీని పరిశీలించాలని ట్రైబ్యునల్‌కు సూచించింది. దీనిని ఏపీ సవాల్ చేసింది

# ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని అన్నారు. 1,680 పాఠశాలలు 100 శాతంఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19 నుంచి 28 వరకు పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ- నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. పదోతరగతి రెగ్యులర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలతో పాటు వీటిని కూడా మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఓపెన్ ఎస్.ఎస్.సి పరీక్షలు 26,679 మంది రాయగా, ఇంటర్ పరీక్షలకు 63,668 మంది విద్యార్థులు హాజరయ్యారు. పదిలో 37.93 శాతం, ఇంటర్ లో 53.12 శాతంఉత్తీర్ణత నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ అడ్మిషన్ నెంబర్ లేదా రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు.రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 26 నుంచి మే 5 వరకు విద్యార్థులు ఏదైనా ఏపీ ఆ÷-లనైన్ కేంద్రంలో రుసుం చెల్లించవచ్చని అధికారులు సూచించారు. ఒక్కో సబ్జెక్టు రీ- కౌంటింగ్ కోసం రూ.200, జవాబు పత్రాల రీ-వెరిఫికేషన్ కోసం రూ.1000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని పేరొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా వైసిపి క్యాండిల్ ర్యాలీ

అమరావతిఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శాంతి ర్యాలీ చేపట్టింది. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ లో పాల్గొన్నారు. పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణమూర్తి, అధికార ప్రతినిధులు కారుమూరి వెంకటరెడ్డి, శివశంకర్, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, మంగళగిరి ఇన్‌ఛార్జి వేమారెడ్డి, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో క్యాండిల్ ర్యాలీలు చేపట్టింది. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీలు నిర్వహించాలని పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్న వైఎస్ జగన్.. దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. పహల్గాం ఘటనలో పలువురు మరణించండం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాంతిర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ మేరకు, పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ బుధవారం సాయంత్రం అన్నీ జిల్లా కేంద్రాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాలని ఆదేశించారు. వైఎస్ జగన్ పిలుపుతో సాయంత్రం పార్టీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీలు నిర్వహించారు.

పహల్గాం ఉగ్రదాడిలో తెలుగు ప్రజల మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగన్.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి గురించి విని షాకయ్యా. ఈ పిరికిపందల హింసాత్మక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఉగ్రచర్యలను ధీటుగా ఎదుర్కోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ తీరని లోటును తట్టుకునే శక్తిని ఆ కుటుంబాలకు ఇవ్వాలని ఆకాంక్షించారు.

ఉగ్రవాద చర్యలు సమాజానికి మాయని మచ్చ వంటివని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చరిత్రను పరిశీలిస్తే, ఉగ్రవాదం, హింస ద్వారా ఏ లక్ష్యాలు నెరవేరలేదని స్పష్టమవుతుందని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటంలో, ఉగ్రవాదంపై పోరాటంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్రం తీసుకుంటున్న దృఢమైన, నిర్ణయాత్మక చర్యలకు తమ సంఘీభావం ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘోరానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

# ఎన్నికల కేసు కొట్టివేతకురేవంత్ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం ఆడియో, వీడియో క్లిప్పింగ్‌లను సైతం కాసం కోర్టుకు సమర్పించారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

**భారత్ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్ర**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అమరావతి,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జనసేన అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం అని, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను పవన్ కల్యాణ్ అవనతం చేశారు. 'పహల్గాంలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చనిపోయిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు- సంతాప దినాలను పాటిస్తుంది. పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటి-కై-నా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరలా జరగకుండా చూడాలి. భారత సాయుధ దళాలపై పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం, కలిసి కట్టుగా ఉందాం' అని పవన్ కల్యాణ్ టీ-÷-వట్ చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 24 ఏప్రిల్ 2025

# పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి

### -జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 23:** జిల్లాలో పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం లక్ష్మీ నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ ఎన్.శివప్రసాద్ రెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాణ్యం, సంగమేశ్వరం, సంజామల, బోయవాండ్లపల్లె గ్రామాల్లో గతంలో పర్యాటక అభివృద్ధి కోసం భూములను కేటాయించడం జరిగిందని సదరు భూములను మ్యూటేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పర్యాటక రంగ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను దురాక్రమణలకు గురికాకుండా పాణ్యం, సంగమేశ్వరం ప్రాంతాల్లో కంచె ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారుచేయాలని పర్యాటక అభివృద్ధి అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అహోబిలంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించి 2.5 ఎకరాల భూమి కేటాయిస్తే అందులో త్రీ స్టార్ హోటల్ ఏర్పాటు చేయడంతో పాటు బండి ఆత్మకూరు మండలం పడమటూరు గ్రామంలో కెసి కెనాల్ కు పరీవాహక ప్రాంతానికి చెందిన 2 ఎకరాలు కూడా టూరిజంకు కేటాయిస్తే అందులో బోటింగ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తే టూరిజం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. సున్నిపెంట ప్రాంతంలో 178 ఎకరాల రెవెన్యూ భూములను గుర్తించామని అందులో పర్యాటకానికి అవసరమైన 50 ఎకరాలు గుర్తించాలని పర్యాటక అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బెల్లుం గుహలు, మహానంది, అహోబిలంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అహోబిలం ప్రాంతంలో స్వదేశీ దర్శన్ కార్యక్రమం ద్వారా ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నామని అందులో పార్క్, రెస్టారెంట్, ఫిల్మ్ థియేటర్ తదితర ఏర్పాటు చేస్తున్నట్లు పర్యాటక అధికారి జాయింట్ కలెక్టర్ కు వివరించారు.

# బిజేపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్ లోని తెహల్గాం ప్రాంతంలో టూరిస్టులపై టెర్రరిస్టులు జరిపిన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేయడం జరిగింది. మరియు వారి కుటుంబాలకు ఆత్మ చేకూరాలని ఇది ఒక పెరికి పందల చర్య ఈ చర్య పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చర్యగా భావిస్తున్నాం.



ప్రపంచంలో శాంతిని కోరుకునే ప్రతి దేశం ఈ చర్యను తీవ్రంగా పరిగణించాలి ఖండించాలి. నిరాదీయులైన ఎలాంటి సంబంధం లేని పర్యాటకులపై ఈ దాడి చేయడం బహుశా వారి ముఖ్య ఉద్దేశం ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్లో టూరిజం పెరిగింది. ఈ నమ్మకాన్ని ప్రజలకు కల్పించడానికి ప్రభుత్వానికి చాలా సంవత్సరాలు పట్టింది. తీవ్రవాదులు లక్ష్యం పర్యాటకుల్లో ఒక భయాన్ని కలిగించి జమ్మూ కాశ్మీర్ టూరిజం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి అక్కడి ప్రజల జీవన స్థితిగతులను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఈ చర్య చేసినట్టు తెలుస్తుంది. ఈ చర్య ద్వారా కాశ్మీరు ఇంకా సమస్య ఆత్మకమైనటువంటి ప్రదేశం అని ఒక సందేశాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చేయడం జరిగింది. 370 ఆర్టికల్ రద్దు తర్వాత ప్రశాంత వాతావరణము ఉండడంతో ఇక్కడ పర్యాటకంగా చాలా పెట్టుబడులు రావడం ప్రజలు కూడా ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ ఎత్తున ఓటింగ్కు పాల్గొనడం ఇవన్నీ సహించలేక తమ అస్తిత్వమే ప్రశ్నార్థకం అని భావించి ఇలాంటి చర్యలు చేస్తున్నారు. కావున ప్రపంచమంతా కూడా ఈ చర్యలను ఖండించాలని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు 1 పట్టణ అధ్యక్షుడు ఇనుము రమేష్ బాబు. కసేటి చంద్రశేఖర్. గోస్పాడు మండల అధ్యక్షుడు. మధు గోపాల్. గోస్పాడు మండల సీనియర్ నాయకులు. బెక్కం నాగేశ్వర్ రెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. ఎర్రమల బాలముని. మాజీ పట్టణ నాయకులు. చల్లా మధు. పెయింటర్ రమణ.

# పెహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించిన ఆళ్ళగడ్డ జనసేన నాయకులు.

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ ఏప్రిల్ 23: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్, బైసరన్ లో ఉగ్రవాద దాడిలో బలైన భారతీయులకు కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటిస్తూ ఆళ్ళగడ్డ జనసేన పార్టీ కార్యాలయం (సాగర్ వీధి) నందు జనసేన జెండా అవనతం చేసి సంతాపం తెలియజేసిన ఆళ్ళగడ్డ జనసేన పార్టీ




సమన్వయకర్త మైలేరి మల్లయ్య. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈరోజు సాయంత్రం నాలుగు రోడ్ల సెంటర్ వద్ద కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. మతోన్మాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నామని,మారువేషన్లో పదిమంది వచ్చి అమాయకుల ప్రాణాలు బలితీసుకున్నంత మాత్రాన జాతి సమైక్యత ను దెబ్బ తీయలేరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అర్జీ నరసింహుడు(రిటైర్డు ఆర్మీ), వెంకటసుబ్బయ్య, గుర్రప్ప, కోటి, రమణాచారి, చైతన్య, శ్రీరాములు, జగదీష్, సుధాకర్, కేశవ, పోల రమేష్, శ్రీరాములు, రాటల ప్రసాద్, చైతన్య, శంకర్, మధు, నయమత్ ఖాన్, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, నరేష్, మహేష్, లోకేష్ గౌడ్, అర్జి శీను, మంగమ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాలు నందు ప్రతిభ కనపరచిన గోస్పాడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల దూదేకుల మనోజ్ అల్లుడు దూదేకుల రోహన్ 595 మార్కులు , 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మహబూబ్ బాషా కుమార్తె అస్మా ఫర్వీన్ 580 మార్కులు కుమారుడు మహమ్మ రషద్ 565 మార్కులు రావడంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి




ఎన్ఎండి ఫిరోజ్ వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు మరింత బాగా చదివి వారు చదువుకున్న స్కూలుకు , తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేశారు.

# శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయాన్ని ప్రారంభించిన బైరెడ్డి దంపతులు.





**ఆంధ్ర ప్రగతి పగిడ్యాల/ముచ్చుమర్రి ఏప్రిల్ 23:** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ జ్ఞాన సరస్వతిదేవి అమ్మవారినూతన ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి భారతమ్మ దంపతులు ప్రారంభించారు.బుధవారం పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీ జ్ఞానసరస్వతి దేవి నూతన ఆలయాన్ని గ్రామ పెద్దలు కాటం వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం చేయగా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులను ఆహ్వానించి వేద పండితులు తెలకపల్లి రఘురామశర్మ పర్యవేక్షణలో అర్చకులు నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బైరెడ్డి దంపతులచే ఆలయాన్ని ప్రారంభించి, శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి ఆమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట చేయించారు. విద్యార్థులు, గ్రామపెద్దలతో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి తొలి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే నృత్యప్రదర్శనను తిలకించారు. అనంతరం గుడి నిర్మాణ దాతలు కాటం వెంకట్రాంరెడ్డి సుదర్శనమ్మ, కుమార్తె కాటం నికితరెడ్డి విగ్రహ దాతలు పైరెడ్డి భాను దీపా రెడ్డి ప్రశాంత్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య భాయ్, ఉపాధ్యాయ బృందం, కొనేటమ్మపల్లె రఘునాథ్ రెడ్డి, విద్యార్థి సంఘ నాయకుడు నాగరాజు గ్రామ గ్రామస్తులు బాల నారాయణ,సుబ్బారావు, దుబ్బన్న, కరీం, రంగడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తాను సన్మానించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:** నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తా ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు నంద్యాల ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ముందుగా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తా కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్య సమస్యలు ఏవైనా మా దృష్టికి తీసుకొని రావచ్చని వాటి పరిష్కారానికి కచ్చితంగా సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఆర్యవైశ్యుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని తెలిపారు. నూతన అధ్యక్షులు బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య నాయకులు నన్ను అధ్యక్షునిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రివర్యులు ఫరూక్ ఫిరోజ్ నన్ను సన్మానించడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అధ్యక్షునిగా ఆర్యవైశ్య సమస్యలపై రాజీలేని పోరాటం చేసి సమస్యలను పరిష్కరిస్తామని ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తీరుస్తానని అలాగే మంత్రి ఫరూక్ సహకారంతో ఆర్యవైశ్య అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కౌన్సిలర్ కండె శ్యాంసుందర్ లాల్, బాలాజీ కాంప్లెక్స్ సొసైటీ అధ్యక్షుడు బింగుమళ్ల సుబ్బలక్ష్మయ్య, డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సేగు శ్రీనివాసులు, రిటైల్ మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి గేలివి శేఖర్, యోగా గురూజీ కందే ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకుడు లాయర్ అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు, వాసవి దీక్ష మండలి అధ్యక్షుడు ఇనుగూరు రమేష్, కాళీమాత సేవా సమాజ్ అధ్యక్షుడు ఆరవేటి వాసు, వాసవి జాగృతి క్లబ్ జిల్లా కార్యదర్శి మల్లిపెద్ది నాగరాజు, డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సేగు రాం సుబ్బయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు జనార్ధన్, శివ శంకర్, సుబ్బారావు, శివ, భద్రిశెట్టి రవికుమార్, శివపురం సుబ్రహ్మణ్యం, కాళీమాత సేవా సమాజ్ సభ్యులు విజయ్, రమేష్, రంగయ్య, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి అడ్డగాళ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు.

### -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

### -హజ్ ఇన్ స్పెక్టర్లకు ఆన్ లైన్ లో సిపిఆర్ పై శిక్షణ. -హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక పర్యవేక్షణ.

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 23:** హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ప్రణాళికా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. బుధవారం ఏపీ నుంచి వెళ్లే హజ్ యాత్రికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, హజ్ యాత్ర విజయవంతంగా ముగిసేలా పర్యవేక్షించే హజ్ ఇన్ స్పెక్టర్లకు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి ప్రాణహాని కలగకుండా, ప్రాణాలు కాపాడేందుకు సీపీఆర్ ( కార్డియో పల్మనరి రిససిటేషన్)పై ఆన్ లైన్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఏహెచ్ ఏ )ద్వారా శిక్షణ పొంది ధృవీకరించబడిన బి ఎల్ ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్), ఏ సిఎల్ ఎస్ (అడ్వాన్స్డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్) వంటి వివిధ కోర్సులకు గ్లోబల్ క్లినికల్ ఇన్స్ట్రక్టర్ డాక్టర్ సయ్యద్ జావేద్ అష్రఫ్ ప్రాణాలను కాపాడే శిక్షణను ఆన్లైన్లో విశదీకరించారు.మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఏపీ ప్రయాణికులకు సహకారం అందించే 12 మంది రాష్ట్ర హజ్ ఇన్ స్పెక్టర్ లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రాష్ట్ర హజ్ కమిటీ, సిబ్బంది ఆన్ లైన్ శిక్షణకు హాజరయ్యారు. హజ్ యాత్రలో ఉష్ణోగ్రతల హెచ్చు కారణంగా, అక్కడి





వాతావరణంలో విపరీతమైన మార్పుల కారణంగా ఇక్కడి నుండి వెళ్లే హజ్ యాత్రికుల్లో కొందరికి ఆరోగ్యపరమైన చిక్కులు ఎదురవుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గతంలో కొన్ని కొన్ని ప్రాణనష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయని, అలాంటి విపత్కర పరిస్థితుల్లో హజ్ యాత్రికుల ప్రాణాలు కాపాడేందుకు క్షేత్రస్థాయిలో వైద్య రంగానికి సంబంధించిన కొంత అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం హజ్ యాత్రికుల పర్యవేక్షకులకు సిపిఆర్ పై నిష్ణాతులైన వైద్యుడితో ఆన్ లైన్ లో శిక్షణ ఇప్పించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. డాక్టర్ సయ్యద్ జావేద్ అష్రఫ్ మాట్లాడుతూ శిక్షణ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉష్ణోగ్రతల హెచ్చు నేపథ్యంలో వేడి తరంగాల నుండి రక్షణ చర్యలు, వేడితో అలసిపోయిన యాత్రికులకు అందించాల్సిన ప్రథమ చికిత్స, సిపిఆర్ పద్ధతులను వివరించినట్టు పేర్కొన్నారు.యాత్రికులందరూ సంతోషంగా, ఆరోగ్యంగా, విజయవంతంగా హజ్ యాత్ర ను నిర్వహించేలా రాష్ట్ర హజ్ ఇన్స్పెక్టర్లందరూ శిక్షణను ఆకళింపు చేసుకొని విధులు నిర్వహించాలని మైనారిటీ మంత్రి ఫరూక్ వారికి దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ జావేద్ ను మంత్రి ఫరూక్ అభినందించారు.

# ఘనంగా” గ్రాడ్యుయేషన్ డే’మరియు భలేగా ‘బట్టర్ మిల్క్ ఆక్టివిటీ’.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఏప్రిల్ 23:** నంద్యాలజిల్లా బాల అకాడమీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రైమరీ మరియు ఐదవ తరగతికి చెందిన మొత్తం 80 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో చక్కటి గ్రాడ్యుయేషన్ డ్రెస్సులతో తమ తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ మేడం మాధవీలత, కరస్పాండెంట్ ఎం .జె ఎఫ్ .లయన్ .ఎం. జి .వి రవీంద్రనాథ్ పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం తో పాటుగా విలువైన విద్యను విద్యార్థులకు అందించడం బాల అకాడమీ లక్ష్యం ఈ ప్రయత్నంలో భాగంగా ఏ ఆక్టివిటీ నిర్వహించిన అది




ప్రత్యేకంగా, సందేశాత్మకంగా ఉంటుంది. వేసవిలో దాహాన్ని తీర్చి, నీరసాన్ని పోగొట్టి, ఆరోగ్యాన్ని అందించేది -మజ్జిగ. వేసవిలోమన శరీరాన్ని డిహైడ్రేషన్ కి గురికాకుండా కాపాడే అమృత పానీయం మజ్జిగ. మజ్జిగలో ఉండే లాక్టో బ్యాసిల్లస్



అనే బ్యాక్టీరియా జీర్ణశక్తి పెంచుతుంది. ఏ కూల్డ్రింక్స్ ఇవ్వనటువంటి ఆరోగ్యాన్ని మజ్జిగ మనకు అందిస్తుంది.ఇలాంటి ఆరోగ్య సూత్రాలను తెలుపుతూ ‘బట్టర్ మిల్క్ ఆక్టివిటీ ‘ని అందులో భాగంగాబాల అకాడమీ పాఠశాల యాజమాన్యం చేతుల మీదుగా విద్యార్థులందరికీ చల్లటి మజ్జిగను అందించడం జరిగింది.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన బాల అకాడమీ విద్యార్థులు.











**ఆంధ్రప్రగతి నంద్యాల టౌన్ ఏప్రిల్ 23:**
'సరిలేరు- మాకెవ్వరు'- అంటూ 100% ఉత్తీర్ణతతో, అత్యధిక మార్కులతో, సరికొత్త రికార్డులు సృష్టించిన- బాల అకాడమీ పదవ తరగతి విద్యార్థులు
విలువలతో కూడిన విలువైన విద్యను అందించడంలో ఎప్పుడు ముందుంటుంది మా బాల అకాడమీ విద్యా సంస్థ ఈ 2025 సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో హాజరైన 74 మంది ఉత్తీర్ణత సాధించారు అందులో 592 మార్కులతో షేక్. అఫియా మా పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది 588 మార్కులతో బి.మధు నాని ద్వితీయ స్థానంలో నిలిచాడు. అంతేకాకుండా 550 కి పైగా25 మంది విద్యార్థులు, 500 పైగా 45 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. తెలుగులో 8 మంది, సోషల్ లో నలుగురు విద్యార్థులు,గణితం లో ముగ్గురు విద్యార్థులు, సైన్స్ లో ఒక విద్యార్థి 100/100, 99 మార్కులను హిందీలో నలుగురు,ఇంగ్లీష్ లో ఒకరు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించడం జరిగింది. ఇంతటి ఘన విజయం సాధించడానికి పాఠశాల అవలంబించిన విద్యా ప్రణాళిక, ప్రతి విద్యార్థి పై చూపించిన ప్రత్యేక శ్రద్ధ, ఎక్కువ మొత్తంలో పరీక్షలను నిర్వహించి వారిలో ధైర్యాన్ని నింపడం, ఇవన్నీ కూడా విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి కారణమయ్యాయని పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత తెలియజేశారు. అలాగే మా పూర్వపు విద్యార్థులు జె.మనోహర్ 436/440 స్టేట్ టాపర్ , షేక్. రంషియా434/440,సి. సాయి హర్షిత 463/470 మార్కులతో నంద్యాల లోనే రికార్డు సృష్టించడం జరిగిందని తెలియజేశారు.విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి క్షణం అండగా నిలిచి, ధైర్యాన్ని నింపి ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి మా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ప్రోత్సహించారని తెలియజేశారు. సామాన్య ప్రతిభ గల విద్యార్థులు కూడా అసామాన్య మార్కులతో ఇంతటి ఘనవిజయాన్ని సాధించినందుకు ఎన్ ఎండి. ఫరూక్ మా విద్యార్థులకు ప్రత్యేక అభినందనలను తెలియజేశారు.

# పహల్గామ్ ఉగ్ర దాడి హేయమైన చర్య గా ఖండించిన హిందూ,ముస్లిమ్స్, క్రిస్టియన్ మైనార్టీల ప్రజా సంఘాల నాయకులు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:**
మంగళవారం నాడు రోజు జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గం ప్రాంతములో అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య అని మానవత్వానికి మచ్చ అని, మతం పేరు అడిగి ఖురాన్ సూక్తులు చెప్పించి ముస్లిమేతరులు గా నిర్ధారించుకొని ఉగ్రవాదులు అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద చర్యను తీవ్రంగా ఖండించిన ఆల్ మాదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్.. ఇస్లామ్ మతములో ఉగ్ర వాదానికి చోటు లేదని, కొందరి ఉన్మాదుల చర్యలవల్ల ఇస్లామ్ మతానికి చెడ్డ పేరు వస్తుంది. కానీ ఇస్లామ్ మతం ఎక్కడ కూడా ఇలాంటి చర్యలను ప్రోత్స హించద ని తెలుపుతూ ఈ ఘాతు కానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదం,మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉన్మాదులకు మతం ఉండదని మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని ఇటువంటి శక్తులను కఠినంగా శిక్షించాలని స్వేచ్ఛ ఐక్యత పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ బె న్ హిన్ పుటికెలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పటాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పహల్గామ్ దాడిని చేర్చకుండ దాడికి పాల్పడిన దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన చిరు వ్యాపారం సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆయన భవిష్యత్ లో ఇలాంటి దురఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ప్రజా స్వామ్య పరి రక్షణ ఐక్య వేదిక సాంస్కృతిక విభాగపు జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో ఆల్ మాదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్, ఫౌండేషన్ సభ్యులు, చాబోలు ఆరిఫ్, నబి రసూల్, మౌలాలి, మహబూబ్, స్వేచ్ఛ ఐక్యత పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు పాస్టర్ బెన్ హిన్ పుటికెలా, చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, ప్రజాస్వామ్య పరి రక్షణ ఐక్య వేదిక సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి, సభ్యులు నాగేశ్వర్ రావు,ఆల్ మాదద్ కంప్యూటర్ సెంటర్ ఫాకల్టీ అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫహల్గామ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:
భారతదేశంలో ఉన్న మతసామరస్యాన్ని చూసి ఓర్వలేకనే ఉగ్రవాదులు దాడికి పాల్పడినారు. భారతదేశ సమైక్యతను దెబ్బతీయడానికి ఉగ్రవాదులు ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య ఆరోపించారు. డోన్ పట్టణ కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి మోట రాముడు అధ్యక్షతన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, సుంకయ్య. గాంధీ సర్కిల్ నందు. కొవ్వొత్తులతో మరణించిన వారికి నివాళులర్పిస్తూ జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గామ్ యాత్రికుల పైన విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చిన ఉగ్రవాదుల చర్య పిరికిపంద చర్యగాఅభివర్ణించారు. కేవలం హిందువులను టార్గెట్ చేసి కాల్చిన ఉగ్రవాదుల చర్యను బట్టి చూస్తే ఇది భారతదేశంలో ఉన్న మత సమరస్యాన్ని దెబ్బ కొట్టాలని హిందూ, ముస్లిం ల మధ్య చిచ్చు రేపే దానికి ఇలాంటి దుశ్చర్యలకు ఉగ్రవాదులు పాల్పడటం సహించరానిదని, అందువలన ఇలాంటి సంఘటనలు యావత్ ప్రపంచము ముక్తకంఠంతో ఖండించాలని. ప్రస్తుతము అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారతదేశంలో పర్యటన జరుపుతున్న ఈ సందర్భంలో ఇలాంటి అమాయకుల పైన దాడి చేసి కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా చేయాలని కుట్రలో భాగమే ఈ దాడి. ప్రస్తుతం కాశ్మీర్లో శాంతియుత వాతావరణం నెలకొని, అక్కడ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించడానికి అన్ని సమస్యలు పరిష్కారమైన వేల ఇలాంటి తీవ్రమైన కాల్పులు జరిపి, సుమారు 30 మందిని బలిగొన్న ఉగ్రవాదుల దాడిని భారతదేశంలోని అన్ని మతాల వారు ఖండించి ,సమయనం పాటించి ఐక్యతగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. జమ్మూ కాశ్మీర్లో ఇదే అతిపెద్ద దాడి మినీస్ స్విట్జర్లాండ్ గా పేరొందిన బైనారస్ లోని గడ్డి మైదానాలు పర్యాటకంగా ప్రసిద్ధి చెందాయి ఇక్కడ పర్యాటకులు అనేక వందల మంది వస్తూ ఉంటారు ఉగ్రవాదులు ఎన్ని దాడులు చేసిన కాశ్మీర్ ముమ్మాటికీ భారతదేశం లో అంతర్భాగమే అని జగదీష్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో కొంత మంది హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటూంటే ...టెర్రరిస్టులేమో ముస్లిం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. పుల్వామా ఘటనలో మన భారత దేశ సైనికులు ఉగ్రవాదులు బలి కొన్నారు మరి ఇప్పుడేమో అమాయకులను యాత్రికులను భారతదేశ మిలిటరీ డ్రెస్ లో వచ్చి మోసపూరితంగా భారతదేశ పౌరులను కాల్చి చంపడం దుర్మార్గమైన పిరికిపంద చర్య అని మాట్లాడడం జరిగింది అదేవిధంగా మృతుల కుటుంబాలకు సిపిఐ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ డోన్, ప్యాపిలి మండల కార్యదర్శి బి. నారాయణ, వెంకటేష్, నాయకులు నాయవాది రవి మోహన్, పులి శేఖర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రామ్ మోహన్ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్, అబ్బాస్, జిల్లా అధ్యక్షులు రణత్, చేతివృత్తిదారుల సమస్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్,డోన్ కార్యదర్శి. పృద్వి కుమార్, రఘు వేంద్ర, రజాక్, ఆటో యూనియన్ కార్యదర్శి గౌడ్ సిపిఐ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి వస్తున్నాం సినిమా 100 రోజులు ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:** నంద్యాల శ్రీరామ్ థియేటర్ నందు సంక్రాంతికి వస్తున్నాం సినిమా 100 రోజుల ఫంక్షన్ కు నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విక్టరీ వెంకటేష్ నటించిన సినిమా సంక్రాంతి వస్తున్నాం వందరోజుల ఫంక్షన్ కు రావడం చాలా సంతోషంగా ఉందని, వెంకటేష్ ఫ్యామిలీ ఆడియన్స్ కు నచ్చే విధంగా సినిమాలు తీస్తారని .. వీరి సినిమాలు అటు మాస్ ప్రేక్షకులు ఇటు క్లాస్ ప్రేక్షకులు అందరూ చూస్తారు అన్నారు. అలాగే వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా విక్టరీ వెంకటేష్ కి సంక్రాంతి వస్తున్నాం టీం కి అలాగే వెంకటేష్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెంకటేష్ అభిమానులు సంక్రాంతికి వస్తున్నాం ఫీల్డ్ తో ఫిరోజ్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం శ్రీరామ్ థియేటర్ నందు సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ఎన్ఎండి ఫిరోజ్ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అధ్యక్షులు శోభనాథ్, తెలంగాణ అధ్యక్షులు శ్యాంసుందర్, రఘునాథ్ రెడ్డి, రాజశేఖర్, రామకృష్ణ , రాంబాబు, సుధాకర్, బుగ్గ రాముడు, నాగేశ్వరరావు, గోస్పాడు హుస్సేన్, మనోజ్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో, కొవ్వొత్తుల ర్యాలీ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:** నంద్యాల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నిరసనగా జనసేన నాయకులు పార్టీ జెండాను అవణతం చేసి నిరసన చేపట్టారు.సాయంత్రం పద్మావతి నగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ మాట్లాడుతూ ఈరోజు చీకటి దినం అని తెలిపారు.2008 తర్వాత జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదేనని అన్నారు.అమాయకులైన పౌరులపై ప్రతాపం చూపడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. నేటి నుండి మూడు రోజులపాటు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రామ్ చరణ్ యువత అధ్యక్షులు పద్ధతి రవి, జనసేన నాయకులు సందీప్ ,నగేష్ సుధా మోహన్ రెడ్డి,సాయి ,జనార్ధన్ , ఠాగూర్,షబ్బీర్ ,వీర మహిళ సంఘ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి దుర్మార్గం.. కొవ్వొత్తుల ప్రదర్శన.

**-ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్.**




**ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని దుర్మార్గమని రేవల్యూ షనరివిద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ విమర్శించారు. అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని రేవల్యూ షనరివిద్యార్థి సంఘం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠినంగా వ్యవహరించాలని లేకుంటే దేశంలో ప్రజలు అభ ద్రతభావనికి గురవుతారని తెలిపారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైనటువంటి ప్రజల పైన తుపాకీ తూటాలు ఎక్కువ పెట్టడం నీతిమాలిన చర్య అని విరుచకబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూఖలను తప్పకుండా తుదముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మాటలతో కాలక్షేపాన్ని వదిలేసి భారతీయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. కిరాయి మూకల, హంతక ముఠాల తుపాకీ గుండ్లకు బలైన వారికి ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షత్రగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని. చనిపోయిన కుటుంబాలకు నష్ట పారాయణం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరు కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ నగర అధ్యక్షులు కౌశిక్ , తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో హిందువులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

**-విశ్వ హిందూ పరిషత్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:**
ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేసి మతం చూసి కాల్చి చంపిన సంఘటనతో దేశమంతా దిగ్భ్రాంతి చెందింది. ఈ సంఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలకు విశ్వ హిందూ పరిషత్ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ గురువారం సాయంత్రం ఐదు గంటలకు విశ్వహిందూ పరిషత్ కార్యాలయం నుంచి నిరసన కార్యక్రమం చేపట్టబోతున్నామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు వేలాదిగా పాల్గొని ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిషోర్,సహకార్యదర్శి నాగరాజు, ఆర్ఎస్ఎస్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 24 ఏప్రిల్ 2025

## కశ్మీర్‌లో ఉగ్రదాడిని ఖండించిన మోమిన్ షబానా.



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఏప్రిల్ 23:** ఆత్మకూరు లో బిజెపి కార్యాలయం నందు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు వేణు గోపాల్ నాయుకులుతో కలిసి క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు బుధవారం రోజు సాయంత్రం ఆత్మకూరు లో క్యాండిల్ ర్యాలీలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు బిజెపి నాయకులు కార్యకర్తలు నంద్యాల జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి చింత నాగేశ్వరావు, టపాల్ అశ్రఫ్ అలీ వెన్న వెంకట్రామిరెడ్డి పట్టణ అధ్యక్షులు రవీంద్రారెడ్డి సయ్యద్ గౌస్ మీరా,బిజెపి కార్యాలయం నందు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా మాట్లాడుతూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బాధితులకు న్యాయం జరగాలన్నదే మా ఆకాంక్ష. మోదీ, అమిత్ షా సహా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను కశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని బిజెపి పార్టీ త్రివరంగా ఖండిస్తుంది అని అన్నారు. ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్నారు.దేశం అంతా ఒక్కతాటిపై నిలవాలన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ ఈ రోజు బిజెపి పార్టీ శ్రేణులు క్యాండిల్‌ర్యాలీలో పాల్గొన్నారు అని పహల్గాం ఘటనలో సుమారు 28 మంది మరణించంచటం,మరికొందరు త్రివర గాయలతో హాస్పిటల్ లో ఉన్నారన్నారు.ఈ ఘటన అత్యంతబాధాకరమన్నారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని బిజెపి పార్టీ తెలియజేస్తున్నాం అన్నారు ఏపీకి చెందిన ఇద్దరులో ఒకరు నెల్లూరు కి చెందినవాసిమధుసూదనరావు బెంగుళూరులో సాఫ్ట్ వేరు ఉద్యోగి ఉన్నారాన్నారు. వ్యక్తులుమరణించడంబాధాకరమన్నారు.ఇటువంటి దాడులను రాజకీయాలతో సంబంధం లేకుండా అందరు ఐక్యంగా ఖ%శీ%డీంచాలన్నారు.

## భైరవాణి చెరువు నుండి మట్టి తరలింపు అనుమతులు రద్దు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 23:**
మండలంలోని గోపవరం గ్రామ సమీపంలోని భైరవాణి చెరువు నుండి రైల్వే పనుల కొరకు అధికారులు/ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని వైసిపి తో పాటు సిపిఐ నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. బుధవారం భైరవని చెరువు వద్ద రైతు సంఘాల పేరుతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. భైరవని చెరువు నుండి రైల్వే ట్రాక్ పనులకు దాదాపు లక్ష క్యూబిక్ మీటర్లు, క్యూబిక్ మీటర్ కు ఒక్క రూపాయితో తరలించడానికి మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. సారవంతమైన మట్టిని రైతుల పొలాలకు ఉపయోగించుకుంటే పంటలు సమృద్ధిగా పండుతాయి అని ఆశ భావం వ్యక్తం చేశారు. క్యూబిక్ మీటర్ ఒక్క రూపాయితో మట్టిని తరలించడానికి అనుమతించడంలో అంతర్యం ఏమిటని ఒక టిప్పర్ మట్టి దాదాపు 8, 000 రూపాయలకు బయట క్రయవిక్రయాలు జరుగుతున్న విషయాన్ని అధికారులు ఎందుకు గుర్తించలేకపోతున్నారని ప్రశ్నించారు. గ్రామస్తుల అనుమతితో పాటు, గ్రామ పంచాయతీ తీర్మానాలు లేకుండా, దాదాపు 30 నుండి 40 ఎకరాల్లో లక్ష క్యూబిక్కుల బట్టి తరలించడానికి ఎలా అనుమతిస్తారు. అనుమతులు రద్దు చేయకుంటే రాష్ట్ర స్థాయిలో పోరాటం ముమ్మరం చేస్తామన్నారు.



భైరవని చెరువు నుండి నీటిని కాళీ చేసి మట్టి తరలింపుకు సంబంధిత కాంట్రాక్టర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల సాగు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, ఇందుకు బాధ్యత ఎవరు వహిస్తారని ఆ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రశ్నించారు.
గతంలో అక్రమ తరలింపు పై ప్రశ్నించారా.... గతంలో భైరవాణి చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్న ఆరోపణలు నేపథ్యంలో మీరు ఎప్పుడైనా అడ్డుకున్నారా సిపిఐ పార్టీ తరఫున అని ఆ పార్టీ నాయకుడు బాబా ఫక్రుద్దీన్ ప్రశ్నించగా అడ్డుకున్నాము అని మాత్రం గ పొడిపొడిగా సమాధానం చెప్పడం ప్రశ్నార్థకంగా మారింది. మరి ఇలాంటి నిరసన కార్యక్రమాలు గతంలో జరిగిన అక్రమ మట్టి రవాణాలో ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో సిపిఐ పార్టీ తరఫున ఎందుకు నిర్వహించలేదని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం గ్రామ వైసిపి నాయకుడు పుల్లయ్య యాదవ్, సిపిఐ నాయకులు బాబా ఫక్రుద్దీన్ ,జూనియర్ న్యాయవాది పోల్ రాజు, ఎంఎ సుధాకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎండోస్కోపీ అల్ట్రా సౌండ్ రోగులకుప్రయోజనకరం

**-డాక్టర్ రాజేంద్రప్రసాద్.**

**-ముక్కు ఎండోస్కోపీ సైనస్ చికిత్సలకు ఒక వరం: డాక్టర్ మణిదీప్.**




వైద్య సదస్సులో ప్రసంగిస్తున్న జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్




వైద్య సదస్సులో మాట్లాడుతున్న చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో,మైక్రో నాలెడ్జ్ అకాడమీ, మైక్రో ల్యాబ్స్ సహకారంతో మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కర్నూలు వృందా జీర్ణకోశ, లివర్ కేంద్ర జీర్ణకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ "జీర్ణకోశ వ్యాధుల నిర్ధారణలో, చికిత్సలో ఎండోస్కోపీ జీర్ణకోశ అల్ట్రా సౌండ్ ప్రయోజనాలు" అన్న అంశంపై మాట్లాడుతూ ఎండోస్కోపీ అల్ట్రాసౌండ్ రోగులకు ఒక వరం లాంటిది అన్నారు. నంద్యాల మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ ,"ముక్కు సైనస్ సమస్యలకు ఎండోస్కోపీ శస్త్ర చికిత్సలు" అన్న అంశంపై ప్రసంగిస్తూ ఎండోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించడం రోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, ఆస్పత్రిలో ఎక్కువ కాలం ఉండాల్సిన అవసరం ఉండదని అన్నారు. ముక్కు ఎండోస్కోపీ ద్వారా మెదడులో కొన్ని రకాల చికిత్సలు చేయడానికి కూడా అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు,డాక్టర్ వసుధ రాణి, నంద్యాల ప్రాంత వైద్యులు అధిక సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొన్నారు.

## కరోనా వలనరద్దు చేసిన ప్యాసింజర్ రైళ్ల ను, ఎక్స్‌ప్రెస్ రైళ్ల ను వెంటనే పునరుద్దరించాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23:**
నిరంతరం కరువు కాటకాలతో అత్యంత వెనుక బడిన రాయల సీమ జిల్లాల్లో పూర్వ రాజధాని కర్నూలు నగరం నుండి నేటి రాజధాని విజయవాడ మీదుగా కోస్తా, ఉత్తర కోస్తా జిల్లా లను కలుపు తో నడిచే రైళ్ల ను కరోనా సందర్భంగా రద్దు చేసి 4సం రాలు గడిచినా వాటిని పునరుద్దరించక పోవడం తో బెంగళూరు నుండి అనంతపురం, బళ్లారి, హోస్పెట,హుబ్బలి నుండి గుంతకల్, డోన్, కర్నూల్,నంద్యాల మీదుగా నడిచే రైళ్ల ను రద్దు చేయడం తో రోజు వారీగా విధులు నిర్వహించే ఉద్యోగులు,జీవనోపాధి కోసం పలు ప్రాంతాలకు తిరిగే చిరు వ్యాపారులు, చదువుకునే విద్యార్థులు, చిన్న ఉద్యోగాలు చేసుకునే యువకులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఏదు రకొంటున్నారని రైళ్ల పునరుద్దరణ కోసం కృషి చేసి ప్రజలకు సౌకర్యం కల్గించాలని కోరుతూ 23-04-2025 న మాజీ కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి, డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారిని, గుంతకల్లు రైల్వే డివిజన్ డి ఆర్ ఎం గారికి డోన్ రైల్వే స్టేషన్ మేనేజర్ ద్వారా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య, కె. రాధాకృష్ణ,మోటా



రాముడు, డోన్ మండల కార్యదర్శి బి. నారాయణ, జిల్లా సమితి సభ్యులు ఎస్. పులి శేఖర్, పట్టణ సహాయ కార్యదర్శి ఎం. కె. రామ్మోహన్ లు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా1) బెంగళూరు -విజయవాడ నెం. 56504,విజయవాడ -బెంగళూరు నెం :56503,హుబ్బలి -విజయవాడ నెం :17329,విజయవాడ -హుబ్బలి నెం :17330.గుంతకల్ -కర్నూలు, కర్నూల్ -గుంతకల్లు ప్యాసింజర్ రైళ్ల ను తక్షణమే పునరుద్దరణ చేసి పాత సమయానికే నడపాలి.2)నంద్యాల -డోన్ మీదుగా ప్రస్తుతం కర్నూలు ప్యాసింజర్ నెం :17210ను డోన్ మీదుగా అనంతపురం వరకు నడపాలి.3)పూర్వ రాజధాని కర్నూల్ నుండి మచిలీపట్నం నెం :07068,మచిలీపట్నం -కర్నూలు నెం. 07067ను, కర్నూల్ -కాకినాడ, కాకినాడ -కర్నూలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల ను పునరుద్దరించాలి.4)ప్రస్తుతం మహబూబ్ నగర్ -విశాఖపట్నం నెం :12862,విశాఖపట్నం -మహబూబ్ నగర్ నెం :128261ఎక్స్‌ప్రెస్ రైళ్ల ను కర్నూలు మీదుగా డోన్ జంక్షన్ ను పొడగించి నడపాలి.5)హుబ్లీ -నర్సాపూర్ నెం :17226,నర్సాపూర్ -హుబ్లీ నెం :17225ఎక్స్‌ప్రెస్ రైళ్ల ను పారిశ్రామిక పట్టణం బేతంచెర్ల లో హాల్ట్ ఏర్పాటు చేయాలి.6)డోన్ జంక్షన్ లో అన్ని ప్లాట్ ఫారం లను కలుపుతూ లిఫ్ట్ లను, రోప్ వే ను నిర్మించి వృద్దులు, దివ్యాంగులకు సౌకర్యం కల్గించాలి. 7)డోన్ -గుంటూరు కు ఉ. 6-30గం. లకు ప్రతి రోజు బయలుదేరే ప్యాసింజర్ ను 5వ నెం. ప్లాట్ ఫారం నుండి మార్చి 1వ నెంబర్ ప్లాట్ ఫారం నుండి బయలుదేరే విధంగా చేసి వృద్దులు, దివ్యాంగులు, మహిళలు లగేజీ తో సుదూర ప్రాంతాలకు ప్రయాణించే విధంగా సౌకర్యం కల్గించాలి.8)రైల్వే ప్రయాణం లో వృద్దులకు, జర్నలిస్ట్ లకు ఇచ్చే రాయితీలను తిరిగి పునరుద్దరించాలి... హామీ :ఈ సమస్యలపై రైల్వే ఉన్నతాది కారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని డోన్ ఎం ఎల్. ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి గారు హామీ ఇవ్వగా, ఈ సమస్యలను గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ దృష్టి కి తీసుకొని వెళ్తానని డోన్ స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు సిపిఐ నాయకులకు హామీ ఇచ్చారు.

## బ్యాంక్ ఖాతా నిలిచిపోయిందా.. అయితే ఈ సలహా పాటించండి.




**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఏప్రిల్ 23:**
నందికొట్కూరు మండలం,అల్లూరు గ్రామంలో, 23 ఏప్రిల్ న, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ,సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో, అన్ క్లైమేడ్ డిపాజిట్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ భగీరథ, రిసోర్స్ పర్సన్స్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. భగీరథ మాట్లాడుతూ ,ఆర్థిక, అక్షరాస్యత స్వయం సహాయక సంఘాలకు, సెక్యూరిటీ నిబంధనలు పొదుపు ఖాతాలపై, కేవైసీ నిబంధనలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ రూపొందించటం, ఆదాయము, ఖర్చులు ,అవసరం ,అనవసరం , ఖర్చు చేస్తున్నవి తెలుసుకోవడానికి, ప్రతిరోజు ఖర్చు పెట్టినవి రాసుకోవడం వల్ల, నెల తర్వాత వాటిని పరిశీలించితే, అనవసరమైన ఖర్చులు ఏంటి, నీకు తెలుస్తాయని తెలిపారు. రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేష్ మాట్లాడుతూ, బ్యాంకు ఖాతా ఉంటుంది, కానీ అందులో డబ్బు జమ చేయడానికి కుదరదు, ఖాతాలో డబ్బు ఉంది, కానీ వెనక్కి తీసుకోవడానికి అంగీకరించరు .ఇలాంటి సంఘటనలు ఇప్పుడు చాలామందికి అనుభవంలోకి వస్తున్నా కారణం ఏళ్ల తరబడి ఆ ఖాతాను ఏ మాత్రం పట్టించుకోకపోవడమే, సాధారణంగా బ్యాంకు ఖాతాల్లో 12 నుంచి 24 నెలలపాటు ఎలాంటి లావాదేవీలు నిర్వహించినప్పుడు, వాటిని నిర్వహణలో లేని ఖాతా లేద నిష్క్రియకాతగా పరిగణిస్తుంటారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం, ఖాతాలో నగదు జమ ఏటీఎం నుంచి నగదు తీసుకోవడం ,చెక్కుల ద్వారా జమలు చెల్లింపులు, ఇంటర్నెట్ ఫోన్ ,బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలు నిర్వహించడం లాంటివన్నీ ఖాతా లావాదేవీలు కిందికే వస్తాయి. మనదేశంలో బ్యాంకు కార్యాకాలపాలు పర్యవేక్షించి, నియంత్రించే అధికారం, జాతీయ రిజర్వ్ బ్యాంక్ ఉంది. బ్యాంకులో మూల వ్యాపార ,డిపాజిట్లు సేకరించి, రుణాలు ఇవ్వడం ,రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాల ప్రకారం కనీసం , గరిష్టంగా పదేళ్లకు మించి డిపాజిట్ ఖాతాలను తెరవకూడదు .బ్యాంకుల్లో పొదుపు, కరెంట్ ఖాతాలు, తెరిచి డబ్బులు దాచుకోవచ్చు, ఎప్పుడైనా డిపాజిట్లను ఉపసరించుకునే అధికారం ఖాతాదారులకు ఉంటుంది. డిపాజిట్ల ఖాతాలో ,ఖాతాదారులు ఎలాంటి లావాదేవులు చేయకపోతే ,ఆ అకౌంట్ లో డబ్బులు బ్యాంకులో ఆర్బిఐ కి బదిలీ చేయాల్సి ఉంటుంది .మీ డబ్బులు తీసుకోవాలంటే, మీ ఖాతా ప్రారంభం కావాలంటే ,తిరిగి కేవైసీ ద్వారా ఆధారాలు తెలపాలి.

## 10వ తరగతిఫలితాలలో 100% రిజల్ట్స్ సాధించిన మాస్టర్ పబ్లిక్ స్కూల్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 23: నంద్యాల పట్టణంలోని నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 2025 ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాలలో 100% ఫలితాలను సాధించడం జరిగిందని కరస్పాండెంట్ హలీమా తెలిపారు. ఈ సందర్భంగా హలీమా మాట్లాడుతూ ఎస్ పజిల్ 560 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలవగా, ఎస్ జుబేర్ 551, హెచ్ ప్రణవ్ 518, శశికాంత్ 514, మనిషా 511, కార్తిక 509, ధర్మ తేజ 503 మార్కులు సాధించారని, పబ్లిక్ పరీక్షకు హాజరైన ప్రతి ఒక్క విద్యార్థి 400లపైగా మార్కులు సాధించడం జరిగిందని స్కూల్లో పరీక్ష రాసిన అందరూ మంచి మార్కులతో పాస్ కావడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా విద్యార్థులందరికీ అభినందనలు, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ తోడల్లుడు అరెస్టు

**మద్యం స్కామ్‌లో 8వ నిందితుడిగా చాణక్య**

అమరావతి, ఏప్రిల్ 23:
మద్యం స్కామ్‌లో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) మరో నిందితుడిని అరెస్టు చేసింది. మద్యం కంపెనీల నుంచి ముడుపుల సొమ్ము వసూలు చేసి క్యాష్ హ్యాండ్లర్లు, కొరియర్ల ద్వారా చేర్చాల్సిన చోటుకు చేర్చడంలో కీలక పాత్ర పోషించిన బూనేటి ప్రకాశ్ అలియాస్ చాణక్యను అరెస్టు చేశారు. మద్యం కుంభకోణం సూత్రధారి రాజ్ కసిరెడ్డి (ఏ1) తోడల్లుడే ఈ చాణక్య! ఆయనను మద్యం కేసులో ఏ8గా చేర్చారు. జగన్ హయాంలో ఆర్డర్లు ఎక్కువగా పొందిన మద్యం కంపెనీల నుంచి 'లెక్క' ప్రకారం కమీషన్లను తీసుకుని, ఆ కరెన్సీని అట్ట పెట్టెల్లో తీసుకెళ్లడం.. క్యాష్ హ్యాండ్లర్స్ ద్వారా కొరియర్లకు చేర్చడం.. తర్వాత షెల్ కంపెనీలు, స్థిరాస్తి వ్యాపార ఖాతాల్లో జమ చేయడం.. వారాంతంలో రాజ్ కసిరెడ్డికి లెక్క చెప్పడం.. చైతన్య పని. దిలీప్ రెడ్డి, కిరణ్ అనే మరో ఇద్దరితో కలిపి నగదు రవాణాలో బాధ్యతలు నిర్వహించారు. బేవరేజెస్ నుంచి ముడుపులు అందిన వెంటనే రాజ్ సూచించిన హవాలా ప్రతినిధులకు ముంబై, ఢిల్లీలో నగదు అందజేసేవారని సమాచారం. తర్వాత ఆర్గనైజ్ హవాలా నెట్‌వర్క్ ద్వారా ఈ ముడుపులను షెల్ కంపెనీల్లోకి, స్థిరాస్తి వ్యాపారాల్లోకి మళ్లించే ప్రక్రియను పర్యవేక్షించేవారు. ఈ క్రమంలో మొబైల్ ఫోన్లు, సిమ్‌లను తరచూ మార్చేవారని.. ముడుపులకు సంబంధించిన చర్చలకు వాట్సాప్, సిగ్నల్ వంటి యాప్‌లను ఉపయోగించారని 'సిట్' గుర్తించింది.ఐదేళ్లపాటు వేల కోట్ల మద్యం కమీషన్లు 'హ్యాండిల్' చేసిన చాణక్య... రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే దుబాయ్ విమానం ఎక్కేశారు. 'సిట్' అధికారులు మద్యం వ్యాపారుల్ని పిలిచి ప్రశ్నించే క్రమంలో ఆయన పాత్ర వెలుగులోకి వచ్చింది. డిస్టిలరీలు, మద్యం కంపెనీల ప్రతినిధులతో చాణక్య నిత్యం టచ్‌లో ఉంటూ... కమీషన్ల డబ్బులు తీసుకెళ్లేవారని నిర్ధారించుకున్నారు. సంబంధిత ఆధారాలు కూడా సేకరించారు. చాణక్య దుబాయ్‌లో తిష్ఠ వేసినట్లు గుర్తించారు. అక్కడి నుంచే వీపీఎన్, వీవోఐపీ సర్వీసులతోపాటు వాట్సాప్ ద్వారా ఇక్కడి 'సహచరుల'తో టచ్‌లో ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. తన తోడల్లుడు రాజ్ కసిరెడ్డి చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం, హైదరాబాద్‌లో సోదాలు, రాజ్ తండ్రి ఉపేందర్ రెడ్డిని విచారించడం వంటి చర్యలతో... ఎప్పటికైనా తనకూ ఇబ్బంది తప్పదని రెండు రోజుల క్రితం చాణక్య హైదరాబాద్‌కు చేరుకున్నట్లు తెలిసింది. కోర్టు ద్వారా రక్షణ పొందేందుకు న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతుండగానే... సిట్ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. చాణక్యను గురువారం విజయవాడ కోర్టులో ప్రవేశ పెట్టే అవకాశముంది.

# కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

## శ్రీనగర్ నుంచి ప్రత్యేకంగా విమానాల ఏర్పాటు

### 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది వెనక్కి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

శ్రీనగర్,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు. ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్లాలకు బయలుదేరరు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటన తో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని



ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోందని అన్నారు. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు- చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు- రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం అని సీఎం వెల్లడించారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యాటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చేపట్టాయి. మృతుల కుటుంబాలకు జమ్మూకశ్మీర్ ప్రభుత్వం రూ.10లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ లెప్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు. డీజీపీతోపాటు- భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు.

తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెప్టినెంట్ జనరల్‌ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు. యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు. తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించు కుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.

# కాశ్మీర్ నరమేథంపై సుప్రీం ఆగ్రహం

### ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొన్న ధర్మాసనం

### మృతుల కుటుంబాలకు ఘనంగా నివాళి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి: పహల్గాం ఉగ్రదాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. పర్యాటకులపై జరిగిన దాడిని 'ఉగ్రవాదుల పిరికి చర్య'గా పేర్కొంది. దాడిలో క్రూరంగా, అకాలంగా హత్యకు గురైన వారికి కోర్టు నివాళులర్పించింది. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ బుధవారం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలిపేందుకు కోర్టు కాంప్లెక్స్‌లో జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ బుద్ధిహీనమైన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదలించింది. ఉగ్రవాదపు క్రూరత్వం, అమానవీయతకు గుర్తుగా మిగిలిందని తీర్మానంలో పేర్కొంది. 'మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటు-న్నాం. బాధితులు, కుటుంబాలకు దేశం అండగా నిలుస్తుంది. భారతదేశానికి మకుటాయ మానంగా నిలిచే కాశ్మీర్‌లోని సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్న పర్యాటకులపై జరిగిన ఈ దాడి నిస్సందేహంగా మానవత్వ విలువలకు, జీవిత పవిత్రతకు అవమానకరం. దాడిని కోర్టు తీవ్రంగా ఖండిస్తుందని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడులకు గురయ్యే కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలను సందర్శించే పర్యాటకుల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాన్నిఆదేశించాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిల్‌ను దాఖలు చేశారు.

---

# కాశ్మీర్ దాడి ఇంటిలిజెన్స్ వైఫల్యం

### ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:జమ్మూకాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని ఎఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ వైఫల్యం వల్లే ఈ దాడి జరిగింది. ఈ దాడికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి' ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో అమాయక ప్రజలు చనిపోయారు. వారిని విచక్షణారహితంగా చంపారు. చంపేముందు ఉగ్రవాదులు వారి మతం గురించి అడిగారు. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రభుత్వం ఉగ్రవాదులను శిక్షిస్తుందని ఆశిస్తున్నాము. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారి కుటు-ంబాలకు మేము అండగా నిలుస్తాము. గాయపడిన వారు వీలైనంత త్వరగా కోలుకోవాలని కోరుకుటు-న్నాము అని ఒవైసీ అన్నారు.

# ఉగ్రదాడిలో ఏపీ వాసుల మరణాలపై జగన్ దిగ్భ్రాంతి

అమరావతి,ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:
జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 28 మంది దుర్మరణం పాలయ్యారు. మతం గురించి అడిగి మరీ ముష్కరులు కాల్చి చంపారు. ఈ ఘటనపై యావత్ ప్రపంచం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ఈ అమానుష ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ముష్కరుల దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు. పర్యాటకులను అమానవీయంగా చంపేశారని అన్నారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం మనసును కలచివేస్తోందని చెప్పారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.



# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల..

### ఈ రిజల్ట్స్ చాలా సంతోషాన్ని ఇచ్చాయన్న మంత్రి లోకేశ్

అమరావతి,గుడివాడ మెయిల్, ఏప్రిల్ 23:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు-2025 మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా విడుదల చేశారు. పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. పదో తరగతి ఫలితాల్లో 81.14 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో అబ్బాయిలు 78.31 శాతం, అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణులయ్యారు.అలాగే 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదు కాగా... పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 93.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఈ ఫలితాలు చాలా సంతోషాన్నిచ్చాయి: మంత్రి నారా లోకేశ్**

"ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా... 4,98,585 మంది ఉత్తీర్ణులై 81.14% ఉత్తీర్ణత నమోదైంది. పార్వతీపురం మన్యం జిల్లా 93.90% ఉత్తీర్ణత రేటుతో అగ్రస్థానంలో ఉండటం, 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించడం చూసి నేను సంతోషంగా ఉన్నాను.ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ నా హృదయపూర్వక అభినందనలు. విజయం సాధించని వారు నిరుత్సాహపడకండి. జీవితం రెండవ అవకాశాలను అందిస్తుంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయి. ఇది విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తుంది. ఫలితాల కోసం **http:// bse.ap.gov.in, http:// results.bse.ap.gov.in**తో పాటు వాట్సాప్ (మన మిత్ర): 95523 00009 కు 'హాయ్' అని పంపండి" అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ప్రభుత్వం ఇటీవల లీప్ ) అనే మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారా ఉపాధ్యాయులు, ప్రధనోపాధ్యాయులు వారి పాఠశాలల్లోని విద్యార్థుల ఫలితాలు చూసుకోవచ్చు. ఇక ఇదే యాప్‌లో తల్లిదండ్రులు కూడా లాగిన్ అయి... వారి పిల్లల ఫలితాలను చూసుకునే వెసులుబాటు ఉంటుంది.

# మహిళకు టోకరా కేసులో అఘోరీకి రిమాండ్

### పూజల పేరుతో మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు

### పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

### అఘోరీని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:
ప్రత్యేక పూజల పేరుతో ఓ మహిళ నుంచి రూ.10 లక్షలు వసూలు చేసి మోసగించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అఘోరీకి చేవెళ్ల కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు అఘోరీని అదుపులోకి తీసుకుని, అనంతరం కోర్టు ముందు హాజరుపరిచారు.వివరాల్లోకి వెళితే, ఓ మహిళ తన సమస్యల పరిష్కారం కోసం అఘోరీని ఆశ్రయించారు. ప్రత్యేక పూజలు చేస్తే అన్ని కష్టాలు తొలగిపోతాయని నమ్మించిన అఘోరీ, సదరు మహిళ నుంచి దశలవారీగా సుమారు రూ.10 లక్షల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అయితే, ఎంతకాలమైనా తన సమస్యలు తీరకపోవడం, అఘోరీ ప్రవర్తనపై అనుమానం రావడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు.మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అఘోరీని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ప్రాథమిక ఆధారాలు, వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, అఘోరీకి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో అఘోరీని సంగారెడ్డి సబ్ జైలుకు తరలించారు.ఈ సందర్భంగా అఘోరీ మాట్లాడుతూ, తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి కేసు ప్రస్తుతం కోర్టు విచారణలో ఉందని, తాను పోలీసుల దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని తెలిపింది.



### 'సెవిస్' రద్దుపై కోర్టు కీలక ఆదేశం..

# అమెరికాలోని విదేశీ విద్యార్థులకు ఊరట

**అమెరికాలో 133 మంది అంతర్జాతీయ విద్యార్థుల సెవిస్ రికార్డుల పునరుద్ధరణ.**

**మూర్తి లా ఫర్మ్ దావాతో జార్జియా ఫెడరల్ జడ్జి తాత్కాలిక ఉత్తర్వులు.**

**చిన్న కారణాలతో వీసాలు, సెవిస్ రద్దు చేసినట్లు ఆరోపణలు.**

**బాధిత విద్యార్థుల్లో 50 శాతం మంది భారతీయులే**

ఏప్రిల్ 23 ఆంధ్ర ప్రగతి:
అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు, స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(సెవిస్) రికార్డుల రద్దు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూర్తి లా ఫర్మ్ దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందించిన జార్జియాలోని ఫెడరల్ జడ్జి, చట్టవిరుద్ధంగా 'సెవిస్' రికార్డులు రద్దు చేయబడిన 133 మంది విద్యార్థులకు తాత్కాలిక ఊరట కల్పించారు. వారి 'సెవిస్' రికార్డులను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశిస్తూ తాత్కాలిక



ఉత్తర్వులు(టీఆర్ఓలు) జారీ చేశారు.
యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ , ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలు ఇటీవల అనేక మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసి, వారి 'సెవిస్' రికార్డులను రద్దు చేస్తున్నాయి. చాలా సందర్భాలలో నేరారోపణలు రుజువు కాకపోయినా, కేవలం చిన్న చిన్న సమస్యలు (ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటివి) పేర్కొంటూ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ ప్రకారం, 2025 జనవరి 20 నుంచి ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రద్దు చేసిన 4,736 సెవిస్ రికార్డులలో 50 శాతం మంది భారతీయ విద్యార్థులే కావడం గమనార్హం. వీరిలో ఎక్కువ మంది ఎఫ్-1 వీసా హోల్డర్లు, ఆప్టిమల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఓపీటీ) చేస్తున్నవారే ఉన్నారు. ఓపీటీలో ఉన్నవారు ఇప్పటికే చదువు పూర్తిచేసి అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు.
మూర్తి లా ఫర్మ్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, కోర్టు జారీ చేసిన టీఆర్ఓలు ప్రస్తుతానికి తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే అందిస్తాయి. కేసులో తుది తీర్పు వచ్చేవరకు విద్యార్థుల 'సెవిస్' రికార్డులు పునరుద్ధరించబడతాయి. అయినప్పటికీ టీఆర్ఓ మంజూరు చేయడం... కేసులో విజయావకాశాలు బలంగా ఉన్నాయని సూచిస్తుందని వారు పేర్కొన్నారు. చిన్న చిన్న కారణాలు, కొన్నిసార్లు నిరసనల సమీపంలో ఉండటం లేదా అభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటి వాటికే 'సెవిస్' రద్దు చేస్తున్నారని, దీనికి స్పష్టమైన నియమ నిబంధనలను ప్రభుత్వం ఉదహరించడం లేదని న్యాయవాదులు వాదిస్తున్నారు. ఈ చర్యలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు గురవుతున్నారు. విద్యాభ్యాసం మధ్యలో ఉన్నవారు, భారీగా పెట్టుబడులు పెట్టినవారు భవిష్యత్తుపై అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారు. 'సెవిస్' రద్దు చేస్తే విద్యార్థి హోదా కూడా రద్దయినట్లేనా, కాదా అనే దానిపై కూడా స్పష్టత కొరవడిందని మూర్తి లా ఫర్మ్ తెలిపింది.

# అమరావతిలో మోడీ సభకు ముమ్మర ఏర్పాట్లు

### మరోమారు పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి,ఏప్రిల్ 23 :రాజధాని అమరావతి ప్రాంతంలో ఏపీ మంత్రి నారాయణ పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోడీ సభకు వచ్చే రహదారులను ఆయన పరిశీలించారు. గుంటూరు, ఏలూరు, విజయవాడ ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు సంబంధించి రహదారి మార్గాల విషయంలో అధికారులకు మంత్రి సూచనలు చేశారు. కొన్ని రోడ్లు వెంటనే వెడల్పు చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ అధికారులకు చెప్పారు. ప్రధాని మోడీ మే 2న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభం కోసం వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రోడ్లు, ట్రాఫిక్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాజధాని ప్రాంతంలో 64 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచాము. వచ్చే నెల 2న మరలా రాజధాని పనులు ప్రధాని మోడీ చేతుల మీదుగా రీ లాంచ్ జరుగు తుంది. వచ్చే నెల 2న ప్రధాని సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. 5 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా. రాజధానిలో కొన్ని రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పోలీసు శాఖ సమన్వయంతో సీఆర్డీఏ సిబ్బందితో రాజధాని ప్రాంతంలో పర్యటన చేశాం. 8 రోడ్డు మార్గాల్లో సభకు చేరుకోవచ్చు. తాడికొండ, హరిశ్చంద్రపురం, ప్రకాశం బెరేజ్.. ఇలా కొన్ని మార్గాల్లో సభకు చేరుకునే విధంగా ఏర్పాటు- జరుగుతుంది. 11 ప్రాంతాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేసాము. ప్రధాని హెలిప్యాడ్లో దిగిన తర్వాత సెక్యూరిటీ- సూచనల ప్రకారం ఒక కిమి రోడ్ షో ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు.



# ఉగ్రదాడి పిరికిపంద చర్య

### భారత్ ఐక్యతను దెబ్బతీయలేరు: హాఫీజ్



అమరావతి,**ఏప్రిల్ 23:** పహల్గామ్ ఉగ్రవాద దాడిని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యులు హాఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్యగా అఇవర్ణించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతకమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముష్కర మూకల పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని ఆయన చెప్పారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్యగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ దాడికి మతాలు, రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరు ఐక్యంగా పోరాడాలని హాఫీజ్ ఖాన్ గారు అన్నారు. ఈ దాడిలో మరణించిన బాధిత కుటు-ంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని హాఫీజ్ ఖాన్ ఆకాంక్షించారు మరియు ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు.

# పాకిస్థాన్‌తో మనం క్రికెట్ ఆడవద్దు

**ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు**

**మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి**

**పాకిస్థాన్ చర్యలపై మండిపాటు**



జమ్మూకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాద చర్యపై యావత్ క్రీడా లోకం విచారం వ్యక్తం చేసింది. పలువురు టీమ్ఇండియా క్రికెటర్లు బాధితులకు సంతాపం ప్రకటించారు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి పాకిస్థాన్ చర్యలపై మండిపడ్డాడు. ఇక పాకిస్థానతో భారత్ క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని అన్నాడు. భవిష్యత్‌లో పాక్‌తో టీమ్ఇండియా క్రికెట్ ఆడకూడదని బీసీసీఐకి లేఖ రాశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. వాళ్లతో క్రికెట్‌కు నో చెప్పండి. పాకిస్థానతో మనం క్రికెట్ ఆడవద్దు. ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు. పాకిస్థాన ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ఇండియాను అక్కడకి పంపనందుకు కొందరు ఏదో ఏదో మాట్లాడారు. రాజకీయాల కంటే క్రీడలే ఎక్కువ అని అన్నారు. మరి ఇప్పుడు జరిగిందేంటి ఇండియన్స్‌ను చంపడమే వాళ్లకు జాతీయ క్రీడ అయ్యింది. వాళ్లు అలాగే ఆడితే మనం కూడా అదే భాషలో సమాధానం చెప్పాలి. అంతేకానీ బ్యాట్‌లు, బంతులతో కాదు. సంకల్పం, సహనంతో సమాధానం చెప్పాలి"నాకు చాలా కోపంగా ఉంది. ఎంతో బాధపడుతున్నాను. కొన్నినెలల కిందట లెజెండ్స్ లీగ్ ఆడేందుకు నేను కశ్మీర్ వెళ్లాను. పాహల్గామ్‌ను కూడా సందర్శించాను. స్థానికులతో మాట్లాడాను. వాళ్లలో మళ్లీ చిగురించిన ఆశను చూశాను. అక్కడ శాంతి తిరిగివచ్చిందనిపించింది. కానీ ఇప్పుడు మళ్లీ రక్తపాతం. ఇది మనసును కుదిపేస్తుంది. మనవాళ్లు చనిపోతుంటే ఎన్నిసార్లు మానంగా, క్రీడా భావనతో ఉండమంటారా ఇక చాలు. ఈసారి అలా ఉండదు' అని శ్రీవాత్సవ్ రాసుకొచ్చాడు.అయితే ఇరుదేశాల మధ్య భద్రతా కారణాల వల్ల భారత్- పాక్ మధ్య 2013 నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు లేవు. ఈ దాయాది దేశాలు కేవలం ఐసీసీ టోర్నమెంట్‌ల్లోనే పోటీ పడుతున్నాయి. ఇక టీమ్ఇండియా చివరిసారిగా 2008లో పాకిస్థానలో పర్యటించింది.కాగా, కశ్మీర్ పహల్గామ్ ప్రాతంలోని బైసరఎలో మంగళవారం పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 28మంది టూరిస్టులు మృతి చెందగా, మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడిని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సహా పలువురు తీవ్రంగా ఖండించారు.

# టాప్ త్రీ స్థానానికి ముంబై

## సన్‌రైజర్స్‌కు మళ్లీ నిరాశే

వరుస విజయాలతో దూసుకుపోతున్న ముంబై ఇండియన్స్ ఖాతాలో మరో విజయం చేరింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూా=ఎ%)పై ఘన విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ఏకంగా మూడో స్థానానికి చేరుకుంది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మరో పరాజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ టీమ్‌తో (%ూా=ఎ జం వీ×%) సన్‌రైజర్స్ తలపడింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన లక్ష్యాన్ని ముంబై సునాయాసంగా ఛేదించింది (%×ూా% 2025). రోహిత్ శర్మ (46 బంతుల్లో 70) మరో అర్ధశతకం సాధించాడు ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. రెండో ఓవర్లోనే ట్రావిస్ హెడ్ (0) అవుటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో ఇషాన్ కిషన్ (1) బంతి బ్యాట్‌కు తగిలిందనుకుని తనకు తానుగా మైదానాన్ని వీడి వెళ్లిపోయాడు. అయితే రీప్లేలో బంతి బ్యాట్‌కు తగల్లేదని తేలింది. ఆ తర్వాతి ఓవర్లోనే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (8) పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత నితీష్ కుమార్ రెడ్డి (2) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలువలేకపోయాడు. టాపార్డర్‌లో నలుగురు బ్యాటర్లలో ఒక్కరూ కూడా పది పరుగులు చేయలేకపోయారు. టాపార్డర్ విఫలమైనా హెన్రిచ్ క్లాసెన్ (71) అర్ధశతకంతో ఆదుకోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ కోలుకుంది. అతడికి అభినవ్ మనోహర్ (43) సహకరించాడు. వీరిద్దరూ



ఆరో వికెట్‌కు 99 పరుగులు జోడించారు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసింది. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ నాలుగు వికెట్లు తీశాడు. దీపక్ ఛాహర్ రెండు వికెట్లు తీశాడు. బుమ్రా, హార్దిక్ పాండ్యా ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.సన్‌రైజర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇండియన్స్ ఆరంభంలోనే రికెల్టన్ (11) వికెట్ కోల్పోయింది. అయితే మరో ఓపెనర్ రోహిత్ శర్మ (70) తన ఫామ్‌ను కొనసాగించి అదిరిపోయే అర్ధశతకం సాధించాడు. అతడికి విల్ జాక్స్ (22), సూర్యకుమార్ యాదవ్ (40) సహకరించారు. దీంతో ముంబై 15.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.



# బుమ్రా 300 వికెట్లు.. రోహిత్ శర్మ 12 వేల పరుగులు

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ఆటగాళ్లు రోహిత్ శర్మ జస్ప్రీత్ బుమ్రాతమ కెరీర్లో అరుదైన మైలు రాళ్లను చేరుకున్నారు. హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో ప్రమాదకర హెన్రిచ్ క్లాసెన్‌ను జస్ప్రీత్ బుమ్రా అవుట్ చేశాడు. ఇది బుమ్రాకు 300వ టీ-20 వికెట్. అంతర్జాతీయ టీ-20 క్రికెట్, ఐపీఎల్‌లో కలిపి ఇప్పటికి బుమ్రా 300 వికెట్లు దక్కించుకున్నాడు (%×ూా 2025).%ఇదే మ్యాచ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ కూడా అరుదైన మైలు రాయిని చేరుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 12 వేల టీ-20 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ముంబై ఇన్నింగ్స్ మూడో ఓవర్లో కమిన్స్ బౌలింగ్‌లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టిన రహిత్ ఈ ఘనతను చేరుకున్నాడు. అంతర్జాతీయ టీ-20 క్రికెట్, ఐపీఎల్‌లో కలిపి ఇప్పటికి రోహిత్ 12 వేల పైచిలుకు పరుగులు చేశాడు. తాజా మ్యాచ్‌లో వరుసగా రెండో అర్ధశతకం సాధించిన రోహిత్ ముంబై విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.




# ఉగ్రదాడిపై స్పందించిన క్రికెటర్లు



జమ్ముకశ్మీర్‌లోని పవాల్గాం ఉగ్రదాడి ఘటనపై భారత్ క్రికెట్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఐపీఎల్‌లో 2025 సనరైజర్స్, ముంబయి మధ్య జరిగే 41వ మ్యాచ్‌లో ఉగ్రదాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి బీసీసీఐ నివాళు లర్పించనుంది. ప్లేయర్లు, అంపెర్లు చేతులకు నల్లటి ఆర్మ్‌బ్యాండను కనిపిస్తారు. అలాగే మ్యాచ్‌కు ముందు ఒక నిమిషం మౌనం పాటిస్తారు. మైదానంలో చీర్‌గల్స్ కూడా ఉండరు.

ఇక ఉగ్రదాడిపై భారత క్రికెటర్లు స్పందించారు. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ టీమ్ఇండియా కోచ్, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. " మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా. ఘటనకు సంబంధించిన బాధ్యులు మూల్యం చెల్లించుకుంటారు. దీనిపై భారత్ తీవ్రంగా స్పందిస్తుందని టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ అన్నారు. కశ్మీర్‌లో అమాయక పర్యటకులపై జరిగిన దాడి దారుణమైమది. ఆ ఘటన తీవ్రంగా బాధించింది. ఇలాంటి దుఃఖ సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారి ప్రార్థిస్తున్నాం. పర్యటకులపై ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం మానవాళికి అవమానకరమని టీమ్ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.

# ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుంది



## రాజస్థాన్ క్రికెట్ పై ఆరోపణలలో ఎలాంటి నిజం లేదు

## ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ స్పష్టత

ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌కి చెందిన ఓ వ్యాపార వేత్త.. మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నాడని బీసీసీఐ హెచ్చరించిన కొద్ది రోజుల్లోనే, సొంత జట్టుపై రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనర్ జయదీప్ బిహానీ ఫిక్సింగ్ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై తాజాగా బీసీసీఐ స్పందించింది.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఇప్పటి వరకు 8 మ్యాచులు ఆడగా.. కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. పైగా చేతివరకు వచ్చిన విజయాలను కూడా చేజార్చుకుంటోంది. రీసెంట్ గా ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లపై తక్కువ పరుగుల తేడాతో ఓడింది ఆర్ఆర్. ఆఖరి ఓవర్లో కనీస పరుగులు చేయలేక పరాజయం పొందింది. దీంతో రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనియర్ జయదీప్ బిహానీ షాకింగ్ కామెంట్స్ చేశారు.రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడు. చిన్నపిల్లలు కూడా దీన్ని ఫిక్సింగ్ మ్యాచ్ అంటారని వ్యాఖ్యానించాడు. దీనిపై ఉన్నత స్థాయి విచరణ జరపాలంటూ డిమాండ్ చేశాడు. అయితే ఈ ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ తాజాగా స్పందించింది. ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుందని, రాజస్థాన్ క్రికెట్ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదంటూ బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇచ్చాయి."రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ లో త్వరలోనే ఎన్నికల జరగబోతున్నాయి. దీని చుట్టూ ఎంతో డ్రామా జరుగుతోంది. ప్రతిఒక్కరికీ అటెన్షన్ కావాలి. ఇప్పటికే బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం 24 గంటల పాటూ ఐపీఎల్‌పై కన్నేసి ఉంచింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు." అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు. కాగా, ఈ ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచే మెరుగైన ప్రదర్శన చేయలేకపోతుంది. దీంతో రాజస్థాన్ మ్యాచ్‌లను వీక్షించే ప్రేక్షకులు తగ్గిపోయారు. సాధారణంగా రాజస్థాన్ మ్యాచ్‌లకు 1800 టికెట్ల కన్నా ఎక్కువగా అమ్ముడుపోయేవి. కానీ ఇప్పుడు వెయ్యి నుంచి 1200 వరకే టికెట్లు అమ్ముడుపోతున్నాయని తెలిసింది.

# బ్రేకుల్లేని బుల్డోజర్.. సాయి సుదర్శన్

కాటేరమ్మ కొడుకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ ఈ సలారోడు మాత్రం వస్తే పాతుకుపోతాడు. ఫామ్ కోల్పోవడం అన్న మాటుండదు. బరిలోకి దిగితే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోవాల్సిందే. మరి మేము ఎవరి గురించి మాట్లాడుతున్నాం అని అనుకుంటున్నారా. అతడు మరెవరో గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్. ఐపీఎల్ 2025లో గుజరాత్ వరుస విజయాలు సాధిస్తోందంటే.. దానికి మూలకారణం సాయి సుదర్శన్. ఓపెనర్‌గా దిగి మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతూ.. తన జట్టుకు అద్భుత విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మరో ఆర్ధ సెంచరీతో అదరగొట్టాడు. ఇప్పటిదాకా మొత్తం 8 మ్యాచ్‌లు ఆడిన గుజరాత్ 6 మ్యాచ్‌లు గెలిచి.. కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. 74, 63, 49, 5, 82, 56, 36, 52.. సుదర్శన్ ఈ సీజన్‌లో మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడి.. 417 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 82గా ఉంది. అలాగే ఈ ఇన్నింగ్స్‌లలో మొత్తంగా 42 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. మిగిలిన డొమెస్టిక్ ఆటగాళ్ల కంటే సుదర్శన్ మిస్టర్ కన్సిస్టెంట్‌గా ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడని మాజీ క్రికెటర్లు ప్రశంసలు కురిపించారు. కచ్చితంగా ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు బీసీసీఐ సాయి సుదర్శన్‌ను ఎంపిక చేయాలని క్రికెట్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.





# 796లో కీర్తి సురేష్‌కి చోటు..!

'మహానటి' ఫేం కీర్తి సురేష్ బేబీ జాన్ సినిమాతో హిందీలో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన హిందీలో ఆఫర్లను సొంతం చేసుకుంటూనే ఉంది. ప్రస్తుతం ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటిస్తున్న కీర్తి సురేష్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. మరోవైపు తమిళంలోనూ కీర్తి సురేష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను చేస్తుంది. ఈ మధ్య కాలంలో కీర్తి సురేష్ తెలుగు సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోవడంతో ఆమె అభిమానులు అసంతృప్తితో ఉన్నారు. ఎట్టకేలకు కీర్తి సురేష్ తెలుగు సినిమాలో కనిపించబోతుంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందబోతున్న తెలుగు – తమిళ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి.వెంకీ అట్లూరి దర్శకత్వంలో గత ఏడాది వచ్చిన లక్కీ భాస్కర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్థిక నేరాలకు సంబంధించిన కథతో ఆ సినిమాను రూపొందించిన వెంకీ అట్లూరి కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. దుల్కర్ సల్మాన్ నటించిన ఆ సినిమా తెలుగు, తమిళ్, మలయాళంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హిందీ వర్షన్‌కి ఓటీటీలో మంచి స్పందన దక్కింది. అందుకే వెంకీ అట్లూరి తదుపరి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కాస్త గ్యాప్ తీసుకున్న వెంకీ అట్లూరి తదుపరి సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టాడు. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం తమిళ్ స్టార్ హీరో సూర్యతో వెంకీ సినిమా ఉండబోతుంది.సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో ద్వి భాష చిత్రంగా రూపొందబోతున్న ఈ సినిమాకు '796 సీసీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మారుతి కార్ల కంపెనీ భారతదేశంకు రావడం వెనుక జరిగిన ఒక ఆసక్తికర కథాంశంను ఈ సినిమాతో దర్శకుడు చూపించబోతున్నాడు. 796 సీసీ అనేది మారుతి కారు ఇంజన్ కెపాసిటీని చూపిస్తుందని సమాచారం అందుతోంది. సూర్య గతంలో ఆకాశమే నీ హద్దురా అనే బయోపిక్‌ను చేశాడు. ఆ సినిమాకు మంచి స్పందన దక్కింది.




# హృదయ విదారకం..

కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడితో ఒక్కసారిగా భారత్ ఉలిక్కిపడింది. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చినవారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 26 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోగా... మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై సినీ సెలబ్రెటీలు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా మెగాస్టార్ చిరంజీవి, జూనియర్ ఎన్‌టీఆర్, మంచు విష్ణు స్పందించారు. ఇది భయంకరమైన, హృదయవిదారక ఘటనగా చిరు పేర్కొన్నారు. అలాగే పహల్గాం దాడి బాధితుల గురించి తెలిసి హృదయం ద్రవించిపోయిందని తారక్ అన్నారు. పహల్గాంలో జరిగిన పిరికి దాడి హృదయ విదారకం అని మంచు విష్ణు తెలిపారు.జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది అమాయక పర్యాటకులను బలిగొన్న దారుణమైన దాడి భయంకరమైనది, హృదయ విదారకమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి జరిగిన నష్టాన్ని ఏదీ పూరించలేదు. వారి కోసం నా సంతాపం, ప్రార్థనలు అని చిరంజీవి ట్వీట్ చేశారు. "పహల్గాం దాడి బాధితుల గురించి తెలిసి హృదయం ద్రవించిపోయింది. దాడిలో మృతిచెందిన వారి కుటుంబాలకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలి. శాంతి, న్యాయం కోసం ప్రార్థిస్తున్నా" అని తారక్ రాసుకొచ్చారు. "పహల్గాంలో జరిగిన పిరికి దాడి హృదయ విదారకం. తమవారిని కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఇలాంటి సమయంలో మనం మరింత బలంగా నిలబడాలి. ఈ దుఃఖ సమయంలో ఐక్యంగా, స్ఫూర్తితో ఉండాలి. ఉగ్రవాదం మనల్ని ఎప్పటికీ విభజించలేదు. జై హింద్" అని మంచు విష్ణు ట్వీట్ చేశారు.




# ఓటీటీలోకి అషురెడ్డి సిరీస్...

ప్రస్తుతం ఓటీటీ వేదికలపై విభిన్నమైన కంటెంట్‌తో వెబ్ సిరీస్‌లు, సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఈ క్రమంలో, సోషల్ మీడియా ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న అషురెడ్డి ప్రధాన పాత్రలో నటించిన తాజా వెబ్ సిరీస్ ఒకటి ఎలాంటి పెద్ద ప్రచార ఆర్భాటం లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలైంది. 'ఎవరు ఎప్పుడు ఎక్కడ' పేరుతో తెరకెక్కిన ఈ సిరీస్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది.పీఎస్ రావు దర్శకత్వంలో రూపొందిన ఈ వెబ్ సిరీస్ ఒక మర్డర్ మిస్టరీ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో అషురెడ్డితో పాటు నటి ధన్య బాలకృష్ణ, నటుడు కౌశల్ మందా, కమెడియన్ ఆటో రాంప్రసాద్ తదితరులు ముఖ్యమైన పాత్రలను పోషించారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'హంగామా' యాప్‌లో ఈ సిరీస్‌ను అందుబాటులో ఉంచారు. ఆసక్తికరంగా, తెలుగు వెర్షన్‌తో పాటు హిందీ భాషలో కూడా ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతుండటం విశేషం.సిరీస్ కథాంశం విషయానికి వస్తే, ఒక ఎమ్మెల్యే వద్ద పీఏగా పనిచేసే వ్యక్తి అనుమానాస్పదంగా మరణిస్తాడు. ఈ హత్య కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్న సమయంలో, కీలకమైన సాక్షులు కూడా ఒక్కొక్కరుగా హత్యకు గురవుతుంటారు. ఈ వరుస హత్యల వెనుక ఓ అమ్మాయి హస్తం ఉందని దర్యాప్తు బృందం అనుమానిస్తుంది. అసలు ఆ హత్యలు చేసింది ఎవరు? దాని వెనుక ఉన్న కారణాలు ఏమిటి? చివరకు ఏం జరిగింది? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవడమే ఈ సిరీస్ కథాంశం. క్రైమ్, మిస్టరీ థ్రిల్లర్లను ఇష్టపడే వారు ఈ సిరీస్‌ను వీక్షించవచ్చు.

# అది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను

నందమూరి కళ్యాణ్ రామ్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో నటించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. తాజాగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా విజయశాంతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, తల్లిగా చాలా విరామం తర్వాత ఒక పవర్ ఫుల్ పాత్ర చేయడం జరిగింది. ప్రజలు రాములమ్మని విజయశాంతిని ఎలాంటి పాత్రలో చూడాలని అనుకున్నారో ఈ సినిమాతో అది ఫుల్ ఫిల్ అయ్యింది. ఇప్పుడు యాక్షన్ అనేది ఒకరకంగా నాకు ఛాలెంజ్.కానీ నేను చేశాను. యాక్షన్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు. సినిమాలో అందరూ వారి పాత్రలని అద్భుతంగా చేశారు. అందుకే సినిమాకి అద్భుతమైన ఫలితం వచ్చింది. –ఈ సినిమాలో తల్లితండ్రులు కొడుకుల బంధాన్ని బలంగా చూపించడం జరిగింది. ఈ కథని దర్శకుడు పర్ఫెక్ట్‌గా హ్యాండిల్ చేశారు. మంచి సినిమా చేశామనే తృప్తి వందశాతం వుంది. చాలామంది మహిళలు ఫోన్ చేసి సినిమా అద్భుతంగా వుంది, మదర్ అండ్ సన్ ఎమోషన్ కట్టిపడేసిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. పరీక్షల వలన కొందరు చూడలేకపోయారని నాకున్న సమాచారం. బుధవారం అందరం వెళ్తామని చెబుతున్నారు. దీంతో ప్రేక్షకాదరణ ఇంకా అద్భుతంగా ఉండబోతోంది. ఈ సినిమా క్లైమాక్స్ విన్నప్పుడు నేను చాలా షాక్ అయ్యాను.

చాలా కొత్తగా ఉందనిపించింది. హీరో అలా చేయడం అనేది ఫస్ట్ టైం వింటున్నాను. అసలు ఫ్యాన్స్, ఆడియన్స్ ఒప్పుకుంటారా అనిపించింది. నిజంగా అది ఒక ప్రయోగం. అది ఆడియన్స్‌కు నచ్చింది. కెరీర్ ప్రారంభం నుంచి నా ట్రాకే సపరేటు. ప్రతిఘటన, నేటి భారతం, కర్తవ్యం, ఒసేయ్ రాములమ్మ, మొండి మొగుడు పెంకి పెళ్ళాం.. ఇలా ఎన్నో వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఇన్ని రకాల పాత్రలు చేయడం నాకు కుదిరింది. ఇది గాడ్ గిఫ్ట్ అని భావిస్తాను.– నా కెరీర్‌లో చిరంజీవి, బాలకృష్ణ, కృష్ణ, శోభన్ బాబు%ూ% ఇలా హీరోలు అందరితో ఫుల్ గ్లామరస్ రూల్స్ చేశాను. ఇటు చంద్రమోహన్ లాంటి హీరోలతో పని చేశాను. దాదాపు 60 మంది హీరోలతో కలిసి పని చేశాను. చాలా ప్రయోగాలు చేశాను. నా ప్రతి సినిమాకి వేరియేషన్ ఉంటుంది. ఒకదానికి ఒకటి పోలిక ఉండదు. ఇదంతా అదృష్టంగా భావిస్తున్నాను. దేవుడు నాకు అలా రాసిచ్చాడు" అని అన్నారు.





# అనుపమని పట్టించుకోరేంటి..?

అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు.కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు.ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది.తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు అన్నది తెలియదు కానీ అనుపమ ఫ్యాన్స్ మాత్రం ఆమెను మరిన్ని సినిమాల్లో చూడాలని కోరుతున్నారు. ఈమధ్య ధృవ్ తో ఆమె కిస్సింగ్ ఫోటో ఒకటి వైరల్ కాగా అది సినిమాలోది అంటూ హడావుడి చేసినా అసలు విషయం ఏంటన్నది మాత్రం తెలియలేదు. ఐతే కోలీవుడ్ లో మాత్రం అనుపమ వరుస ఛాన్స్ లతో అదరగొట్టేస్తుంది.

# ధనుష్ కెరీర్‌లో హయ్యెస్ట్ బడ్జెట్ మూవీగా 'కుబేర'

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న చిత్రాల్లో దర్శకుడు శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేస్తున్న 'కుబేర' ఇప్పటికే మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ధనుష్, అక్కినేని నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకుల్లో ఈ సినిమాపై సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. శేఖర్ కమ్ముల తనదైన మార్క్‌తో ఈ సినిమాను కొత్త పంథాలో తెరకెక్కిస్తున్నాడు.ఇక ఈ సినిమా ధనుష్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ బడ్జెట్ చిత్రంగా నిలిచింది. కుబేర చిత్రాన్ని ఏకంగా రూ.130 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా కోసం ధనుష్ రికార్డు స్థాయిలో రూ.30 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇది ధనుష్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ రెమ్యునరేషన్ అని సినీ సర్కిల్స్ టాక్. ఇక మరో కీలక పాత్రలో నటిస్తున్న అక్కినేని నాగార్జున ఈ సినిమా కోసం రూ.14 కోట్లు తీసుకుంటున్నాడట.అటు అందాల భామ రష్మిక మందన్న ఈ మూవీ కోసం రూ.4 కోట్ల తీసుకుంటుండగా.. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమా కోసం రూ.3 కోట్ల తీసుకుంటున్నాడట. దీంతో 'కుబేర' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాను జూన్ 20న పలు భాషల్లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

